RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి49 పేజీలు 04 ఆదివారం 03 ఆగస్టు 2025




## కాళేశ్వరం అవినీతిలో


# కేసీఆరే దోషి

మన సాక్షి గొంతుక డెస్క్ కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ చెప్పిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృధా చేసి అప్పులపాలు చేశాడని కమిషన్ తేల్చి చెప్పింది.ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే కేసీఆర్ చూసుకున్నాడు. తనకి ఇష్టం ఉన్న చోట ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చాడు. రెండే పిల్లర్లు కుంగాయని అంటున్నారు.. ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు.ఇక ఈ కార్ రేస్ లో కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా.. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్ళు కక్కక తప్పదు. ఇతర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్న నియోజకవర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయి. ప్రతిపక్షాలు చేసిన కుట్రలతోనే ఇలా చేయాల్సి వచ్చింది




## నేను బిఆర్ఎస్ లోనే ఉన్నా

మన సాక్షి గొంతుక డెస్క్ తమ నాయకుడు కేసీఆరే అని ఎమ్మెల్సీ కవిత మరోసారి ఉద్ఘాటించారు. తాను టిఆర్ఎస్లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం నుంచే జాగృతి ఉందన్నారు. జాగృతి కార్యక్రమాలను కెసిఆర్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని గుర్తుచేశారు.తాను కెసిఆర్ కు రాసిన లేఖను ఎవరు లీక్ చేశారో తేల్చాలన్నారు.



## తెలంగాణలో అడుగు పెట్టాలంటే

# వణుకు పుట్టాలి

మన సాక్షి గొంతుక డెస్క్ క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్గా నిలపాలన్న సంకల్పంతో క్రీడా విధానం తెచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు.క్రీడలను ప్రోత్సహించని కారణంగానే మాదక ద్రవ్యాలు వేగంగా విస్తరించే ప్రమాదం ఏర్పడుతోంది. మాదక ద్రవ్యాల వినియోగమే కాదు, అవి తెలంగాణలో అడుగు పెట్టాలంటే వణుకు పుట్టాలి. అందుకోసమే ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. 1956 ఒలింపిక్స్ ఫుట్బాల్ క్రీడలో 9 మంది క్రీడాకారులు హైదరాబాద్ నుంచి పాల్గొన్న చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. అక్కడి నుంచి ప్రారంభిస్తే ఆ తర్వాత ఎందరో క్రీడాకారులు ఇక్కడి నుంచి రాణించారు.



## దేవగౌడ మనవడికి

# జీవితఖైదు

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రత్యేక కోర్టు జనతాదళ్ (సెక్యులర్) నాయకుడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధించింది. హెూళెనరసిపుర రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన మొదటి అత్యాచార కేసులో ఈ శిక్ష పడింది.మాజీ ప్రధాని హెచ్డి దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను శుక్రవారం ఈ కేసులో దోషిగా తేల్చింది న్యాయస్థానం. శనివారం జీవితఖైదు శిక్ష ఖరారు చేసింది.





## స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి

# నడుం బిగించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంబిగించాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి" అని మోదీ పిలుపునిచ్చారు.




## మరో 2 బ్యాంకులు విలీనం

మన సాక్షి గొంతుక డెస్క్ దేశీయ కోఆపరేటివ్ బ్యాంకింగ్ సెక్టార్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సర్వస్వత్ కో ఆపరేటివ్బ్యాంకులువిలీనమవుతున్నాయి.రెండు బ్యాంకుల వాలంటరీ విలీనానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఆమోదం తెలిపింది. ఈ రెండు బ్యాంకులు ముంబై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ రెండు బ్యాంకుల విలీనానికి గత జూలై, 2025లోనే ప్రతిపాదన రాగా.. తాజాగా సెంట్రల్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. ఈ రెండు బ్యాంకుల విలీనం ఆగస్టు 4, 2025 నుంచే అమలులోకి వస్తుంది.

## కొత్త రేషన్ కార్డు పంపిణీ లో పాల్గొన్న.. ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఖిల్లా గన్ పూర్ మండల్ ఆగష్టు 2 (మన సాక్షి గొంతుక ):ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో నిన్న జరిగిన కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుసాయి చరణ్ రెడ్డి క్యామా రాజు రేషన్ కార్డు దారులు పాల్గొన్నారు....

## అందరూ దైవభక్తి కలిగి ఉండాలి



ఖి ల్లా గన్ పూర్ మండల్ ఆగష్టు 02(మన సాక్షి గొంతుక ):ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో శ్రావణ మాసం రెండవ శనివారం పురస్కరించుకొని బెస్తగేరి ఆంజనేయ స్వామి దేవాలయంలో పల్లకి సేవ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దేవుని ప్రార్థించడం జరిగింది..



## విగ్రహాల వద్ద చేతిలో చీపురు పట్టిన బీజేపీ యువనేత

షాద్‌నగర్,/మన సాక్షి గొంతుకబీజేపీ నిర్వహించిన బీసీ మహాధర్నాకు బయలుదేరుతున్న,సమయంలో,పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న విగ్రహాల వద్ద చెత్త పేరుకుపోవడాన్ని గమనించిన బీజేపీ యువనేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్,ఊరుకోకుండా చేతిలో చీపురు పట్టి శుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. పాలకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ"జయంతులు, వర్ధంతులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ప్రతిరోజూ శుభ్రత తప్పనిసరి.మహానుభావుల స్ఫూర్తి ప్రజల హృదయాల్లో నిలవాలంటే దాన్ని కార్యరూపంలో చూపించాలి" అని అధికారులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బోయ కుర్మయ్య, శివలింగం, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గా గూడూరి సురేష్






ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు కరీంనగర్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులుగా గన్నేరువరం మండలం కి చెందిన గూడూరు సురేష్ గారిని నియామకం చేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ఈ సందర్బంగా మెంగని మనోహర్ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేటీఆర్ సేన ను బలోపేతం చేసే ముఖ్య ఉద్దేశంతో అన్ని జిల్లాలలో కమిటీలు ఏర్పాటు చేస్తూ అధికార పార్టీ ఇచ్చిన హామీలపై యుద్ధం చేసి ప్రజాస్వామ్యం లో రేవంత్ సర్కార్ ను నీలాదియ్యాలని పిలుపునివ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందనంగా మారిందన్నారు అబద్దం హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేక తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు నవ్వి పోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందన్నారు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేక డైవర్ట్ పాలిటిషన్ను చేస్తూ పూటకొక మాట మార్చుతూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు మళ్ళీ కెసిఆర్ పాలనా వస్తేనే తెలంగాణ రాష్టం సుబిక్షంగా ఉంటదాన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కెసిఆర్ ను బి ఆర్ ఎస్ పార్టీ నీ బలపరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు గూడూరి సురేష్ మాట్లాడుతూ నా పయిన నమ్మకం తో నాకు కేటీఆర్ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గా నాకు ఇట్టి అవకాశం కలిపించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు

## బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేల అనర్హత మీద... గొంతుచించుకునే నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు.



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కేసీయార్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ. వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా టిఆర్ఎస్ అధినేత కెసిఅర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరితే కెసిఅర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు అన్న కేసిఅర్‌తాను అధికారం లోకి వచ్చాకతెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్దాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు%ౌ% అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు%ౌ% చివరకు సైద్ధాంతిక నిబద్ధత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు,కుట్రలు,కుంతంత్రాలు చేసారు. 2014 లో కాంగ్రెస్ తరుపున 21 మంది ఎమ్మెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గరు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు.2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను బిఆర్ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ.2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజారిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దిరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇంత అప్రజాస్వామ్యకంగా వ్వవరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నకలకూ సిద్దం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారుఅని పాండురంగా రెడ్డి అన్నారు.

## పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, ఆగస్టు 02.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కాకతీయ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ను రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా పాలనలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఒక్కొక్క నియోజక వర్గానికి రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు. పేద ప్రజలకు ఉచితంగా మంచి విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మంత్రి వివేక్, కలెక్టర్ దీపక్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. అనంతరం మంత్రి వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి రేషన్ కార్డులు అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే అర్హులైన వారికి అందించామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు వీలైన స్థలము కలిగిన వారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ రేషన్ కార్డులు కానీ అందించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి ఎంఈఓ దత్తు మూర్తి, ఎమ్మార్వో సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మాజీ పీసీసీ సభ్యులు రఘునాథరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, గోపతి రాజయ్య, గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్, మాజీ చైర్మెన్ జంగం కళ,మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ధ్యాన మనోప్రస్థానం ప్రచార కార్యదీక్ష

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామం పరిధిలోని గుమ్మడవెల్లి తండాలోఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సైంట్ శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వస్ఫూర్తి వారిదివ్య ఆశీస్సులతో 01 ఆగష్టు, శుక్ర వారం సాయంత్రం గుమ్మడవెల్లి తాండా నందు శ్రీ మోతీలాల్ సహకారంతో, సైన్స్ యూనివర్స్, ధ్యానమనోప్రస్థానమ్, బండ్లగూడజాగీర్, ఆధ్వర్యంలో "ధ్యానమనోప్రస్థాన ప్రచార కార్యదీక్ష" నిర్వహించడం జరిగింది. సుమారు 80 మంది తాండా ప్రజలకు ప్రస్థాన ధ్యాన విధానాన్ని నేర్పించారు. కార్యక్రమము అనంతరం భక్తులు ప్రసాదములు స్వీకరించి గురువిశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులు పొందినారు.

## గజెల్లి క్రాంతి కుమార్ జన్మదినం సందర్భంగా అన్నదానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి:మంచిర్యాల, ఆగస్టు 02.
మంచిర్యాల జిల్లా కేంద్రం లోని 28వ వార్డ్ లక్ష్మి నగర్ కాలనీ నివాసి గజెల్లి క్రాంతి కుమార్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రం లోని తిలక్ నగర్ దివ్యాంగుల, వయో వృద్ధుల పునరావాస కేంద్రం అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీ లోని దివ్యాంగులకు , వయో వృద్ధులకు శనివారం అన్నదానం చేశారు. క్రాంతి కుమార్ జన్మదినం సందర్భంగా వయో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లను అందించారు. ఈ సందర్భంగా కేంద్రం లోని వయో వృద్ధులందరూ క్రాంతి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకునే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో గజెల్లి కుటుంబ సభ్యులు, కేంద్రం నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వవలసిందే

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చి క్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్.. మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున.. బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు.. హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు. అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# పేదలకు సన్నబియ్యంతో కడుపునిండా భోజనం: కెఎల్ఆర్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు.బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి.అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి.మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు... రేషన్ కార్డుల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

## గని ప్రమాదంలో మరణించిన శ్రావణ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, ఆగస్టు 02.గని ప్రమాదంలో మరణించిన కార్మికుడు శ్రావణ్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం అన్నారు. మందమర్రి డివిజన్ కేకే 5 గనిలో అండర్ గ్రౌండ్ లో ఎస్ డి ఎల్ యాక్టింగ్ గా పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ కార్మికుడు రాచపల్లి శ్రావణ్ కుమార్ ప్రమాదంలో మృతి చెందాడు.అతని మృతదేహానికి ఆయన నివాళులు అర్పించి,మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం మాట్లాడుతూ.. శ్రావణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని, ఈ ప్రమాదాని కారణమైన అధికారుల పై చర్యలు తీసుకునే విధంగా చేస్తామన్నారు.గని ప్రమాదంలో మరణించిన కార్మికుడు శ్రావణ్ కుమార్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఏఐటియుసి జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య ఉన్నారు. సిఐటియు నాయకులు రాజిరెడ్డి, సాంబార్ వెంకటస్వామి మృతి దేహాన్ని పరామర్శించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, ఆగస్టు 02. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన నివాసంలో స్థానిక సంస్థలను ఉద్దేశించి శనివారం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో బి ఆర్ఎస్ సత్తా చాటాలని క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న అన్ని వార్డులలో గెలుపు జెండా ఎగురవేయాలన్నారు. 20 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు విశ్వాసం కోల్పోయారని కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని రానున్న రోజులలో ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీదేనని కార్యకర్తలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజా రమేష్, కార్యకర్తలతో ఇతరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో పోచమ్మ బస్తీకి సీసీ రోడ్డు పూర్తి

## ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన కల నెరవేర్చిన తోకల మురళీకృష్ణ





మన సాక్షి గొంతుక/శంషాబాద్శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీ కాలనీలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఎన్నో ఏళ్లుగా దెబ్బతిన్న రహదారి కారణంగా వర్షాకాలంలో నీటిముగ్గులు, వేసవిలో దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఊరట పొందారు. యువ నాయకుడు తోకల మురళీకృష్ణ సహకారంతో ఈ పనులు పూర్తికావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ "కాలనీ ప్రజల అవసరాలు తీర్చడం, సౌకర్యాలు కల్పించడం నా ప్రధాన లక్ష్యం. శంషాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ఈ సీసీ రోడ్డు వల్ల ప్రజల ఇబ్బందులు తగ్గుతాయి" అని పేర్కొన్నారు.కాలనీవాసుల కృతజ్ఞతలు

రాజమోని రవీందర్ గౌడ్ "సంవత్సరాలుగా ఎదురుచూసిన సీసీ రోడ్డు కల నెరవేరింది. వర్షాకాల ఇబ్బందులు ఇక లేవు. మురళీకృష్ణ చేసిన సేవ మరువలేనిది" అన్నారు.దస్తగిరి %-% "ప్రతి సమస్యలో అండగా నిలిచిన మురళీకృష్ణ, ఈ రోడ్డు పనులు పూర్తిచేయడంలో చూపిన చొరవ ప్రశంసనీయం. ఇలాగే అభివృద్ధి కోసం కృషి చేస్తారని మేము విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.శేఖర్ %-% "పోచమ్మ బస్తీ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన సీసీ రోడ్డు ఇప్పుడు అందింది. మురళీకృష్ణ మా కాలనీలో ఎల్లప్పుడూ అభివృద్ధి పనులు కొనసాగించాలని కోరుకుంటున్నాం" అన్నారు.కాలనీ పెద్దలు, మహిళలు, యువతీయువకులు ఏకగ్రీవంగా %-% "మురళీకృష్ణ ప్రజల సమస్యలు విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆయనకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.

# బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమరి, ఆగస్టు 02. సింగరేణి కేకే5 మైన్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు రాచపల్లి శ్రావన్ కుటుంబ సభ్యులను ఏఐటియుసి గుర్తింపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....యజమాన్యం నిర్లక్ష్యం వలనే కార్మికుడు మృతి చెందాడని పాత సైడ్ వాల్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. దగ్గరలో మంచి సదుపాయాలు గల హాస్పిటల్ ఉండి ఉంటే కార్మికుడు చనిపోయేవాడు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట అక్బర్ అలీ, ఏఐటియుసి నాయకులు ఉన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు

గౌడ కులస్తులు సహకరించాలి ఐతగోని వెంకటేశం గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:బహుజన వీరుడు,గౌండ్ల కులస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు గుర్రంపోడు మండలంలోని గౌడ కులస్తులందరూ తమవంతు సహాయ సహకారాలు అందించి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని గుర్రంపోడు మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఐతగోని వెంకటేశం గౌడ్ అన్నారు.శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఆగస్టు 18 వ తేదీన విగ్రహావిష్కరణ చేపడతామని ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు,గౌండ్ల కులస్తులు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జోగులాంబ హాల్ట్ ,గద్వాల రైల్వే పనులు వచ్చే జూన్ నాటికి పూర్తి .రైల్వే జీ.యం .



మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 విజయ భాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా రైల్వే అభివృద్ధి పనుల పర్యటనలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీ.యం) శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శుక్రవారం జిల్లా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జోగులాంబ హాల్ట్ వద్ద కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని, గద్వాల ప్రధాన రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆధునీకరణ పనులు, మరింత సదుపాయాల కల్పన, ప్లాట్‌ఫార్మ్‌ల విస్తరణ, ప్రయాణికుల భద్రత కోసం చేపట్టిన చర్యలను జీ.యం పరిశీలించారు. రైల్వే స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గద్వాల మార్గంలో రైలు ద్వితీయ లైన్ (డబ్లింగ్ ట్రాక్) పనులు పూర్తి అయిన తర్వాత రైళ్ల రద్దీ తగ్గి, వేగవంతమైన రైలు సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ను కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 విజయభాస్కర్అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు ఫ్రీ పైమరి టీచర్స్ గా అంగన్వాడీ టీచర్లను తీసుకోవాలి ఈరోజు హైదరాబాద్ లోని శిశు సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలొ మంత్రివర్యులు సీతక్క అనసూయ గారిని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి ప్రభుత్వం త్వరలో తేబోతున్న ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్రీ ప్రైమరీ పాఠశాల నిర్వహణ కోసం ఫ్రీ పైమరి టీచర్స్ గా అంగన్వాడీ టీచర్లను తీసుకోవాలని మంత్రిగారికి వినతి పత్రం అందజేశారు.అంగన్వాడీ ఉద్యోగులు వివరిస్తూ.గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ ఉద్యోగులుగా గౌరవ వేతనంతో పనిచేస్తూ ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లడమే కాకుండా అనేక అదనపు ప్రభుత్వ కార్యక్రమాలను చేస్తున్నారు, ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరి పాఠశాలల నిర్వహణకు వేరే వాలంటీర్లను నియమించడం కోసం జిఓ ను తేవడం జరిగిందని దానిని రద్దు పరచాలని,అంగన్వాడీ ఉద్యోగులు డిగ్రీలు, పీజీలతో పాటు ప్రీ స్కూల్ ట్రయినింగ్లు, జాబ్ కోర్స్ అర్బీ ట్రైనింగులు, ప్రీ స్కూల్ కార్యక్రమాల మీద పూర్తి అవగాహనా ఉన్నందున అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులను నియమించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు తదుపరి కార్యచరణను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలొ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు సౌధామిని, ఇందిరమ్మ, శ్రీలత, అనంత లక్ష్మి, సువర్ణ, వెంకట లక్ష్మి, సుమెర.శైలజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మనిషిగా పుట్టడం సహజం కానీ మానవత్వంతో

# బ్రతకడం గొప్పతనం



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)ఈ ఆధునిక యుగంలో మనిషి ఎదగాలని కాదు, ఇతరులను మించి నిలవాలని నిరంతరం పోటీపడుతున్నాడు. సాటి మనిషి బాధలను గుండెతో గుర్తించే స్పృహ కరువైంది, స్పందించే మనస్సు కనుమరుగైంది.మానవత్వం నీరసించింది. జీవితం కేవలం నడక కాదు ఎదురీతల మధ్య సాగే అవిశ్రాంత సమరం. ఈ పోరాటంలో మౌనం శక్తివంతమైన ఆయుధం, నమ్మకం అడుగడుగునా తోడైన బలం.చీకటి కమ్మినప్పుడే వెలుగు యొక్క విలువ తెలుస్తుంది. అలాగే, వంచన ఎదురైనప్పుడే నిజమైన మనుషుల ఔన్నత్యం బయటపడుతుంది.మనిషి మనసు ఏ మతానికీ, ఏ జాతికీ సొంతం కాదు అది స్పందించినప్పుడే అతడు నిజమైన మానవుడవుతాడు. సాటి మనిషి బాధలో స్పందన లేని మనసు మానవత్వాన్ని కోల్పోయినట్టే. దయ, కరుణ, ప్రేమ ఇవి మనిషికి అమూల్యమైన ఆభరణాలు.వీటిని కోల్పోతే, మనిషి జీవన రాగం పశుత్వంతో సమానం.ప్రతి చిరునవ్వు వెనక ఒక అదృశ్య పోరాటం, ప్రతి మౌనం వెనక ఒక లోతైన గాయం దాగి ఉంటాయి.మనుషులు బయటి రూపాన్ని చూసేందుకు ఆతృతపడతారు, కానీ లోపలి భావాలను అర్థం చేసుకోవడానికి ఎవరూ సిద్ధంగా ఉండరు. ఒక మనిషి విలువ అతడు ఎంత గొప్పగా మాట్లాడాడనే దానిలో లేదు. ఎంత గాంభీర్యంగా మౌనంగా భరించాడనే దానిలోనే ఉంది.మనిషిగా జన్మించడం సహజం, కానీ మానవత్వంతో జీవించడం కొందరికే సాధ్యం .బుద్ధి గలవాడి కంటే, మనసు గలవాడే నిజమైన మానవుడు. మనసున్న మనిషి మాత్రమే మానవత్వ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటగలడు. వై యాదగిరి సీనియర్ జర్నలిస్ట్

## రాజ్యాంగ పరిరక్షణ జాతీయ న్యాయవాద సదస్సు కు హాజరైన

## - కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ మేడారం సాయి చందు న్యాయవాది



మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన మేడారం సాయి చందు కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ క్రిమినల్ కోర్టుల క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి జాతీయ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మనవి సింగ్ రాజ్యసభ సభ్యుల ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన జరిగినజాతీయ కాంగ్రెస్ లీగల్ సేల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ న్యాయవాద సదస్సుకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది సాయి చందు మాట్లాడుతూ నేను మన మండలం గ్రామం పేరు కోసం ఢిల్లీ లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ జాతీయ న్యాయవాద సదస్సుకు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం జాతీయ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మన్విసింగ్ రాజ్యసభ సభ్యుల ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, పార్లమెంట్ ప్రతిపక్ష నాయుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సేల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో 150 న్యాయవాదులు హాజరు కావడం జరిగిందని అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామవాసి కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సాయిచంద్(క్రిమినల్ కోర్టుల క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఘనంగా పింగళి వెంకయ్య నూట నలభై తొమ్మిదోవ

# జయంతి వేడుకలు.

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్. శనివారం.జాతీయ పతాకం రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య నూట నలభై తొమ్మిదోవ జయంతి వేడుకలు శనివారం స్థానిక అడ్డగుంట్టపల్లి, గోదావరిఖని శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి ఒక్క నిమిషం పాటు మౌనం వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు.ఒక్క వ్యక్తి, ఒక్క ఆలోచన, ఒక్క పతాకం ఇది స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య దేశానికి ఇచ్చిన నినాదం అని అన్నారు. దేశ సేవలో భాగంగా స్వతంత్ర సంగ్రమం లో ఆయనకంటూ ఒక్క ప్రత్యేకత ఉండాలని స్వాతంత్ర్య సమరయోదం లో చాలా చురుగుగా పాల్గొన సగటు సామాన్యుడని తెలిపారు.ఆయన రూపొందించిన జాతీయ పతాకాన్ని పంతోమిది వందల పదహారు లో లక్నో లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశం లో ఎగురావేయడం ఎంతో గర్వకారణమని వివరించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే దేశానికి, సమాజానికి సేవ చేసే విధంగా మహనీయుల జీవితా చరిత్ర ల నుండి స్ఫూర్తి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కారస్పండెంట్, ప్రిన్సిపాల్ సూర్యదేవరా జ్యోతి,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలిసి స్థలం పరిశీలించిన

# ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం రామగుండం నియోజకవర్గం.పక్కడ బందిగా ఏర్పాట్లు జరగాలి అధికారులకు ఆదేశాలు జారిచేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్థలం పరిశీలించిన ఎమ్మెల్లే రాజ్ ఠాకూర్ మురుమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం ఇతర అభివృద్ధి పనుల సభ రాష్ట్ర మంత్రులు రేపు అనగా ఆగస్టు 3 ఆదివారం రోజున జరుగుతున్న సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులను హితో పలికారు,అంతర్గాం మండల కేంద్రంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మన ప్రాంత రైతుల కొరకు ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తూ అదేవిధంగా మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినటువంటి అభివృద్ధి పనుల ప్రారంభం కొరకై పలువురు మంత్రులను ఆహ్వానించి పెద్ద సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సభను విజయవంతం చేయాలని ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# గోవిందపురం గ్రామంలో 180 రేషన్ కార్డుల పంపిణీ





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఆహార భద్రత కార్డును రాష్ట్రంలో ప్రతి పేదవాడుకు రేషన్ కార్డు కావాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈరోజు గోవిందాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు సెక్రటరీ మురళి చేతులు మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాకా లేవు గోవిందపురంలో 180 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినవి లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిప్యూటీ సీఎం బట్టికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఉమ్మినేని రమేష్ తమ్మారపు బ్రహ్మం జట్టెం పుల్లయ్య రాము వీరబాబు మనోజ్ కుమార్ వెంకయ్య ప్రకాశం తదితరులు గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ నూతన కమిటీ...

# అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంలోనే... అంబేద్కర్ కాలనీలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి శుక్రవారం రోజున నూతన కమిటీ అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అలాగే ఉపాధ్యక్షులుగా.. దార నందు, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము అనిల్, కోశాధికారిగా నత్తి నరేందర్, కార్యవర్గ సభ్యులుగా.. దార సురేష్, దప్పు ప్రశాంత్, కావలి శివాజీ, ఈ యొక్క కమిటీ అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.. ఎన్నుకోవడం జరిగింది

# ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాలు అందించిన: మానాల ప్రభాకర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా 14 డివిజన్ఆటో అని పిలవగానే చటుక్కున వాలిపోయి ప్రయాణంలో స్నేహితుడిలా కబుర్లు చెబుతూ సందుల్లో కూడా రివ్వున దూసుకుపోతూ గమ్యానికి చేర్చేవాడు ఆటో డ్రైవర్ ఈరోజు ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఎఫ్సీఐ ఎల్కలపల్లి గేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల ప్రభాకర్ ఆర్థిక సహాయంతో స్థానిక తెలంగాణ ఆటో స్టాండ్ లోని ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్స్ సీనియర్ నాయకుడు తుంగపిండి నర్సయ్య గారి ఆధ్వర్యంలో కాకి చొక్కాలు (షర్టులు) అందించి తప్పకుండా అందరూ రోడ్డు రవాణా మరియు పోలీసు శాఖ నిబంధనల ప్రకారం కాకి చొక్కా ధరించి ఆటో నడిపించాలని తెలపడం జరిగింది. అనంతరం కార్పొరేషన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నూర్ శంకర్ గారితో కలిసి కేక్ కట్ చేసి తుంగపిండి నర్సయ్య గారిని శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో అడ్డా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి నగేష్, డాన్ శ్రీను, సత్యనారాయణ, మధునయ్య, ఉదయ్, చాంద్ పాషా, అనిల్, రవి తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎనుముల నారాయణ రెడ్డికుటుంబాన్నిపరామర్శించిన

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

మన సాక్షి గొంతుక:వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎనుముల నారాయణ రెడ్డి కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుని కుమారుడు ఎనుముల శేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖసమయంలో ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తాను, తన సహచరులు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఉమాపతి, బిక్షపతి, ఉపేందర్, రవి, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లను 6000 పెంచుతామని చెప్పి



ఖిల్లా ఘనపూర్ మండ ల్ ఆగస్టు 2మన సాక్షి గొంతుక :)అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక సభల్లో, వేదికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను అధికారంలోకి వచ్చిన నెల నుంచే రాష్ట్రంలో వృద్ధుల, వితంతువుల, గీతా కార్మికుల, బీడీ కార్మికుల, ఒంటరి మహిళల, చేనేత కార్మికుల మరియు ఇతర సామాజిక పింఛన్లను 4000 వేలకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్లను 6000 పెంచుతామని చెప్పి పెన్షన్ దారుల ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయిన పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు నేటికీ పింఛన్లు పెంచకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇవ్వడంతో పాటు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 20 నెలల గడుస్తున్నా తన పరిపాలనలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా, రాష్ట్రంలో నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పింఛన్లనే ఇస్తూ తమ కాంగ్రెస్ పాలన ప్రజల పాలన ప్రజాపాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు వృద్ధులు వితంతువులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేనేత కార్మికులకు మరియు ఇతర సామాజిక పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల ఆత్మ బంధువు ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఆగస్టు 13న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పింఛన్దారుల మహాగర్జన సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా నుంచి లక్షలాదిగా చేయూత పెన్షన్ దారులు తరలి రావాలని పిలుపునిచ్చారు...

# సమస్య ఎక్కడుంటే..అక్కడికి నేనే వస్తా

**కార్మికునిగా..మారిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్**

**పెద్దపులి నాగారం గ్రామంలో డ్రైనేజ్ సమస్య**

**పంచాయతీ కార్యాలయంలో నిధులు లేక.. ఆగిపోయిన పనులు**



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో... ఐదవ వార్డ్ లో సమస్య ఉంది అన్న వెంటనే.. తెలుసుకొని అక్కడికి వెళ్లి.. సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది చాలా రోజుల నుంచి అక్కడ డ్రైనేజీ సమస్య ఉంది అని బస్తీ వాసులు తెలియజేయడం జరిగింది.. స్వయంగా.. ఇందులో నిజం ఎంత ఉంది అని.. డ్రైనేజీ



లేపి చూసినట్లయితే.. అక్కడ చాలా పెద్ద సమస్యనే ఉంది అటువైపు ముందుకు వెహికల్స్ పోయిన కారణంగా.. అక్కడ ఉన్నటువంటి దాదాపు మూడు నాలుగు డ్రైనేజీలు లోపలికి కృంగిపోవడం జరిగింది వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రయత్నం చేయగా.. గ్రామపంచాయతీ నిధులు లేవు అని పంచాయతీ కార్యదర్శి తెలియజేయడం జరిగింది అయితే అంతేకాకుండా.. ఇప్పుడు ఉండేది వర్షాకాలం కాబట్టి చిన్నపిల్లలు ఉంటారు.. దోమల మందు పిచకరీ చేయాలని. పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడం జరిగింది...పంచాయతీ నిధులు లేకపోవడంతో.. పంచాయతీ కార్యదర్శి ఏమి చేయలేని పరిస్థితి.. దీనిని వెంటనే ఉన్నత అధికారులు ఈ సమస్యను పట్టించుకోని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని.. డ్రైనేజ్ సమస్య. దోమల మందు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. చాలా సమస్యలు ఉన్నాయి.. దయచేసి ఇప్పటికైనా.. గ్రామ పెద్దలు.. యువజన సంఘ నాయకులు.. గ్రామంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి ఉన్నత అధికారులకు దగ్గరికి యొక్క సమస్యను తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..



# చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేసే వారికి జరిమానా

మన //సాక్షి //గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్.డివిజన్ గౌతమ్ నగర్ లో ఇంటింటికి చే త్త సేకరణ అంశంపై పలు గృహాలను నేరుగా సందర్శించి గృహ యజమానులను చెత్త సేకరణ పై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది అంతేకాకుండా చెత్త నో బహిరంగ ప్రదేశాల్లో వేసే వారికి జరిమానా విధించడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి డివిజన్ ఆఫీసర్ సాయి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ శ్రీకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకులు ఆడపు శ్రీనివాస్ గౌతమ్ నగర్ సొసైటీ సభ్యులు బాలరాజు లింగమూర్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కె కె 5 గని ప్రమాదంలో యువ కార్మికుడు మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 02.మందమర్రి ఏరియా సింగరేణి బొగ్గు బావి కె కె 5 గని భూగర్భంలో శుక్రవారం రెండవ షిఫ్టు లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవస్తు బొగ్గు సైడ్వాల్ కూలి మీదపడడంతో రాచపల్లి శ్రావణ్ కుమార్ (32) అనే యువ కార్మికుడు మృతి చెందాడు.రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద శనివారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడు శ్రావణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సింగరేణి అలసత్వంతో,అధిక బొగ్గు ఉత్పత్తిని సాధించాలనే నెపంతో యాజమాన్య ఒత్తిడి వలన కార్మికులకు ఎలాంటి రక్షణ లేకపోవడం వలన గత నెల రోజులనుండి తెలంగాణలో ఉన్న అన్ని గనులలో సుమారు ఇరవై మంది కార్మికులు బొగ్గు బావుల ప్రమాదంలో మరణించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి తోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల విషయంలో అలసత్వం చేస్తుందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులను పట్టించుకోవడం లేదని,కార్మిక శాఖ మంత్రి ఈ జిల్లాకు న్యాయం చేయకుండ ఎక్కడో ఉండి చుట్టపు చూపుగా వస్తూ వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక ముందైనా సింగరేణి సంస్థ మెడలు వంచైనా, కార్మికులకు రక్షణతో కూడిన ప్రదేశాలలో పని చేసేందుకు కార్మికులకు వసతులు కల్పించేవిధంగా చూడాలన్నారు.మృతుడు శ్రావణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరునియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం:ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శనివారం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోల్ గ్రామ క్రాంతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్హులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బి ఆర్ యస్ హయాంలో ఏ ఒక్క పేదవారికి రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో అనేక సంక్షేమ పథకాలు పొందలేక పోయారని,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలనే ఉదేశ్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు.ఎన్నికల్లో హామీ ఇయ్యకపోయినా సన్న బియ్యం ఇచ్చి పేదల ఆకలి తీరుస్తున్నామని,ఇందిరమ్మ ఇండ్లు కూడా విడతల వారీగా అర్హులకు అందిస్తామని,ప్రభుత్వం ప్రతిక్షణం పేదప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నజీర్, హకీమ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య,మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్ము శీను, సూదిని జగదీశ్ రెడ్డి, సీనియర్ నాయకులు చనమళ్ళ జగదీశ్ రెడ్డి,కంచర్ల విజయందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చనమళ్ళ యాదవ రెడ్డి,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, కొప్పోల్ మాజీ ఎంపిటీసీ ఆవుల వెంకన్న, మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నేడు శంకర్‌పల్లిలో దాదీస్ స్వీట్ షాప్ గొప్ప ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి నేడు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు బీడీఎల్ క్రాస్ రోడ్డులో ఆదివారం నూతన “దాదీస్” స్వీట్ షాప్ ను ప్రారంభించనున్నారని షాపు యజమాని దాదీ రామా శ్రీప్రియ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రామా శ్రీప్రియ గౌడ్ మాట్లాడుతూ మండల, మున్సిపల్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, స్వీట్ షాప్ లో వివాహాది, శుభకార్యాలకు అవసరమయ్యే రుచికరమైన మిఠాయిలను కొనుగోలు చేయగలరని కోరారు.



# కేదార్ నాథ్ పుట్టినరోజు వేడుకలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ప్రజా గొంతుక/కల్వకుర్తిమైసిగండిలోని ఏఎస్ బ్యాంకెట్ హాల్‌లో కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన మూడవత్ వసురాం నాయక్ కుమారుడు కేదార్ నాథ్ పుట్టినరోజు వేడుక ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకకు ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై, బాలుడిని ఆశీర్వదించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాలుడి భవిష్యత్తు ??వలంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రవి, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీ దొంగను పట్టుకున్న శంకర్‌పల్లి పోలీసులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి బైకు దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్ అయిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని ఓ ఇంటి ముందు పార్కు చేసిన (%యా 06 జుచీ% 3218) స్కూటీని జులై 26వ తేదీన పట్లోళ్ల రాజేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి దొంగిలించాడు. మూడు రోజుల నుండి పోలీసులు కష్టపడి సిసి కెమెరాల ద్వారా పక్క సమాచారంతో స్కూటీ దొంగను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు. బైకు దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను సీఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.



# పేద కుటుంబానికి భరోసా

## మక్కాన్ సింగ్ సేవ సమితి

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లాపాలకుర్తి గ్రామానికి చెందిన ఆకుల చంద్రయ్య గారి కుమార్తె తిరుమల వివాహం సందర్భంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి అండగా నిలిచింది మక్కాన్ సింగ్ సేవ సమితి. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు సేవ సమితి చైర్మన్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ స్వయంగా హాజరై, వివాహానికి కావాల్సిన అన్ని సామాగ్రితో పాటు సంప్రదాయ పద్ధతిలో ఉపయోగించే పుస్తె, మట్టెలు అందజేసి ఆ అమ్మాయిని ఆశీర్వదించారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ు "సేవ సమితి ప్రధాన ఉద్దేశం ప్రజలకు అండగా ఉండడం. ఒక తండ్రిగా బాధపడుతున్న చంద్రయ్య గారికి మేము భరోసా కలిగించగలిగినందుకు సంతోషంగా ఉంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు స్థానిక సంస్థల ఎన్నికల సమరానికై "గౌరవ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ "ఆది శీనన్న" మరియు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి "కేకే మహేందర్ "అన్న మరియు మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆదేశానుసారం""" ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేయడం జరిగింది. స్థానిక ఎలక్షన్లలో ముస్తాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర్వేయాలని, అందరు కలిసికట్టుగా పని చెయ్యాలని అదేశించడం జరిగింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MANA SAKSHI GONTHUKA TELUGU PAPER

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440

# నకిలీ పత్రాలతో భూ కబ్జాలకు యత్నం

## విలేకరుల సమావేశం లో విష్ణుపురి,శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు



మేడిపల్లి/ మన సాక్షి గొంతుకఫోర్జరీ పత్రాలతో మా ఫ్లాట్లను కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని విష్ణుపురి,శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో బాధితులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి,శ్రీపాద కాలనీలో సర్వేనెంబర్ 79/ఆ,124ఆ,125/ఆ,126/ఆ,122/ఆ లో భూ యజమానుల నుండి పోగుల నరసింహారెడ్డి జిపిఏ తీసుకున్ని ప్లాట్లు చేసి అమ్మగా మేము ఫ్లాట్లను కొనుగోలు చేశాము. వాటికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్, మున్సిపల్ పర్మిషన్ తీసుకొని నిర్మాణం చేసుకోవడానికి మేము మా స్థలం దగ్గరకు వెళ్లగా వ్యక్తి కొంతమంది గుండాలతో చంపుతామని బెదిరించి మాపై దౌర్జన్యం చేస్తుండగా 100కు కాల్ చేసి ఫోలీసులను ఆశ్రయించగా మొబైల్ వాహనం లో వచ్చిన పోలీసులు అక్రమార్కులకే వత్తాసు పలికి వారికే సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి పలుమార్లు పిఎస్ లో ఫిర్యాదు చేసి కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్న పోలీసులు వారికే వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా మాకు ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేసి మా ఫ్లాట్లను మాకు దక్కేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోట శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు,కే వెంకటయ్య,రామారావు,జె.యన్.గౌడ్,ఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం- మేడిపల్లి సీఐ అర్ గోవింద్ రెడ్డి

స్థలం వివాదం విషయంలో మేం ఎవరికి మద్దతు ఇవ్వలేదు ఘర్షణ వాతావరణం రాకుండా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పరిష్కారం చేసుకోవాలని ఇరు వర్గాలకు చెప్పటం జరిగింది. ఈ విషయంలో మాకు ఎవరి వత్తిడి లేదు మేం చట్టపరంగా మా విధులను సక్రమంగా నిర్వహించడం జరుగుతుంది.

# నేడే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి...

రండి కదలి రండి చేయి చేయి కలుపుదాం...

ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం

ఆర్యవైశ్య నాయకులు మహంకాళి వెంకటేశ్వర్లు...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ ఆగస్టు 2.నేడు హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సమావేశానికి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా నుండి అన్ని మండలాల ఆర్యవైశ్య సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేయి చేయి కలుపుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్య నాయకుల పోరాట పటిమకు మద్దతిస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ హాజరై రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాజకీయాలలో వెనుకబడి ఉన్న మనం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఆర్యవైశ్య సత్త చాటాలని ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను మనం పొందేటందుకు పోరాటం చేయాలని రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఇమ్మడి సోమనరసయ్య, చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజా, కార్యదర్శి నూనె నాగన్న, ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,మహంకాళి సోమయ్య, మహంకాళి ప్రణీత్, బ్రహ్మదేవర బిక్షం, బ్రహ్మదేవర శ్రీనివాస్, మాడుగుల శంకర్, తోట సురేష్, నోముల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# బోళ్ల బిక్షపతి కుటుంబన్ని పరామర్శించిన గల్ల





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల బిక్షపతి తండ్రి బోళ్ల చిన్న లక్ష్మయ్య గురువారం స్వర్గస్తులయ్యారు.ఈరోజు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి బోళ్ల బిక్షపతి గారితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిందిలి

ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బోళ్ల బిక్షపతి గారి తండ్రి గారు బోళ్ల లక్ష్మయ్య గారి మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, బోళ్ల బిక్షపతి గారితో పాటు వారి కుటుంబంతో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉన్నదని,బోళ్ల చిన్న లక్ష్మయ్య గారు ఎప్పుడు చూసినా చాలా ఆరోగ్యంగా ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారిని, అదేవిధంగా బోల్ల చిన్న లక్ష్మి గారు వారి చిన్నతనంలో నాటకాల పైన ఉన్న శ్రద్ధతో శ్రీరాముని పాత్ర శ్రీకృష్ణుని పాత్ర పోషించారని,ఇప్పటికీ రామాయణం మహాభారతం గురించి ఈ తరం వారికి వివరిస్తూ ఉండేవారని, అటువంటి మంచి మనిషి ఆకస్మికంగా మరణించడం అత్యంత దిగ్భ్రాంతికి గురిచేసిందని,ఇటువంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆభగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారులి.